క్లుప్తంగా

పనులు పరిశీలించిన పీఆర్ కమిషనర్

సింగరాయకొండ: మండలంలో పల్లె పండగ, ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పలు అభివృద్ధి పనులను శుక్రవారం పంచాయతీరాజ్ కమిషనర్ వీఆర్ కృష్ణతేజ పరిశీలించారు. పాకల, సోమరాజుపల్లి గ్రామాల్లో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లు, సింగరాయకొండలో ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను, ఎంపీడీఓ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశం నిర్వహించి తగిన సూచనలు చేశారు.

ఎనిమిది మద్యం బాటిళ్లు స్వాధీనం

సింగరాయకొండ: బింగినపల్లి పంచాయతీలోని ఎస్సీ కాలనీలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పేరబత్తిన శ్యాం ప్రసాద్ బెల్టు షాపుపై గురువారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఎక్సైజ్ సీఐ ఎం.శివకుమారి ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేశారు. దాడిలో శ్యాంప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్ద 8 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇతనిపై శుక్రవారం కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు సీఐ వివరించారు.

నిత్యావసరాల ధరలతో నరకం

పామూరు: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పేదల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని సీపీఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.

బకాయిలు వెంటనే చెల్లించాలి

కనిగిరి రూరల్: ఉపాధ్యాయులకు రావాల్సిన 176 నెలల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే నాయబ్ రసూల్ అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం జోనల్ స్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర కౌన్సిలర్ పి. రాజ్ కుమార్ ఒంగోలు వెంకటేశ్వర్లు, దండే శ్రీనివాసులు, పొట్టేండ్ల మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

సీఎస్‌పురం (పామూరు): ధరల నియంత్రణ, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమల్లో భాగంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని సీపీఎం మండల కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి అన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ, ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ శుక్రవారం సీపీఎం మండల శ్రేణులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఊసా వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి


కొండపి: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 25వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు 108 సిబ్బంది స్థానిక ఎంపీడీవో రామాంజనేయులు, సీహెచ్సీ వైద్యురాలు వరలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ రవికు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ప్రతి మండల కేంద్రంలో 108 అంబులెన్స్ పనిచేస్తున్న సిబ్బందికి కనీస అవసరాలతో కూడిన శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు.

టంగుటూరు: 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే సమ్మెకు పిలుపునిస్తామని జిల్లా ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు దర్గా మస్తాన్ వలి హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శుక్రువారం తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో 108 ఎంప్లాయిస్ ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందించారు. 15 డిమాండ్లతో కూడిన నోటీసును ఎంప్లాయిస్ తరపున అందించారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 25 నుంచి సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

గోకులం షెడ్లు త్వరితగతిన నిర్మించాలి

టంగుటూరు: మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన గోకులం షెడ్లు త్వరితగతిన నిర్మించాలని పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ అన్నారు. టంగుటూరులో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును శుక్రువారం ఆయన ప్రారంభించారు.

ప్రాధాన్యతా ప్రకారం అభివృద్ధి ప్రణాళిక



మాట్లాడుతున్న జెడ్పీటీసీ కస్తూరి రెడ్డి

కనిగిరి రూరల్: ఈ ఆర్థిక సంవత్సరం అభివృద్ధి ప్రణాళికను పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని డీఎల్‌డీఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ ప్రాధాన్యత పనులు గుర్తించి నివేదికలు తయారు చేయాలని సూచించారు. ఈఓఆర్‌డీ ఎం. రామ్మోహన్‌రెడ్డి, పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటరుజాబితా షురూ..

- ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం
- నియోజకవర్గంలో మొత్తం 2,40,173 మంది ఓటర్లు
- తాజా గణాంకాలతో పెరిగిన సంఖ్య

కనిగిరి రూరల్:

నియోజకవర్గానికి సంబంధించిన ఓటరు ముసాయిదా జాబితాను అధికారులు ప్రకటించారు. ఓటర్ల జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రకటించారు. ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితా ఏఆర్వో, పోలింగ్ కేంద్రాలు, బూత్ లెవవల్ అధికారుల వద్ద అందుబాటులో ఉంచారు. ఈనెల 28వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ జరుగుతుంది. ఈనెల 23, 24 తేదీల్లో ఓటరు నమోదు, అభ్యంతరాల స్వీకరణకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తారు. వచ్చే ఏడాది జనవరి నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఓటరు నమోదుకు కళాశాలలు, గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. డిసెంబర్ 24న తేదీ లోపు క్లెయిమ్‌లను, అభ్యంతరాలను పరిష్కరించనున్నట్లు అధికారులు వెల్లడించారు. వచ్చే ఏడాది జనవరి 6వ తేదీ తుది ఓటర్ల జాబితా ప్రచురించేందుకు అన్ని ఏర్పాటు చేసినట్ల అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ చింతలపూడి అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు.

నియోజకవర్గంలో 297 పోలింగ్ కేంద్రాలు

కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం 297 పోలింగ్ కేంద్రాలున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 2,40,173 మంది ఓటర్లు ఉండగా, వీరిలో పురుషులు 1,21,392 మంది, 1,18,768 మంది మహిళలు, 13 మంది ఇతరులున్నారు. వాస్తవానికి పాత జాబితా ప్రకారం 2,40,079 మంది ఓటర్లున్నారు. అయితే కొత్త ముసాయిదాలో మరణించిన, ఇతర కారణాలతో తొలగించిన, మరలా కొత్తగా చేర్చిన ఓటర్లతో కలపడంతో సంఖ్య పెరిగింది. ప్రస్తుత గణాంకాల ప్రకారం మంది 94 మంది ఓటర్లు పెరిగారు.



ముసాయిదా ఓటర్ల జాబితా చూపుతున్న అసిస్టెంట్ ఏఆర్వో, తహసీల్దార్ సీహెచ్ అశోక్ కుమార్‌రెడ్డి



ఓటర్ల జాబితా

ఓటర్ల వివరాలు..

మండలం పేరు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
హెచ్‌ఎంపాడు	11970	11468	0	23438
వెలిగండ్ల	14682	13979	0	28661
సీఎస్‌పురం	17415	16857	1	34273
కనిగిరి	36737	36109	11	72857
పీసీపల్లి	14887	14471	1	29359
పామూరు	25701	25884	0	51585
మొత్తం	121392	118768	13	2,40,173

సర్వం శివోహం!

సాక్షి నెట్‌వర్క్: కనిగిరి, కొండపి నియోజకవర్గాల్లోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని శుక్రవారం శివనామస్మరణ మార్మోగింది. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



సింగరాయకొండ: శ్రీ చెట్టుమహాలక్ష్మమ్మ దేవస్థానంలో కోటి దీపోత్సవం



పాకల బీచ్‌లో భక్తుల సందడి



కొండపి: కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అలంకరణలో కె.ఉప్పలపాడులోని మల్లికార్జున స్వామి



టంగుటూరు: శివలింగాలకు మొక్కుతన్న మహిళలు, భక్తులు



కనిగిరి: నందనమారెళ్ల గుడిలో పూజలు



హనుమంతునిపాడు:శివాలయంలో ప్రత్యేక కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ గాయం సావిత్రి



పామూరు భుజంగేశ్వర ఆలయంలో స్వామి దర్శనం కోసం క్యూలో ఉన్న భక్తులు



పీసీపల్లి: క్యూ లైన్లో పూజల కోసం పాల్గొన్న భక్తులు



పీసీపల్లి: పూల అలంకరణలో శివలింగం

శివనామస్మరణతో మార్మోగిన భైరవకోన

సీఎస్‌పురం (పామూరు): భైరవకోన పుణ్యక్షేత్రం భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. భైరవకోన క్షేత్రానికి ప్రకాశంజిల్లాతో పాటు, నెల్లూరు జిల్లా, వైఎస్సార్ కడప జిల్లాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. త్రిముఖదుర్గాదేవి, భర్గులేశ్వర, కాలభైరవ, నగరేశ్వర దేవతామూర్తులను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో క్యూలైన్లలో బారులు తీరారు. దేవస్థానం ఈఓ డి.వంశీకృష్ణారెడ్డి, స్థానిక నాయకులు ముప్పాళ్ల శ్యామ్‌సుందర్ రాజు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా జలపాతం వద్ద ప్రజలు పెద్దసంఖ్యలో ఉండటంతో ప్రత్యేక భద్రతాచర్యలు చేపట్టారు. కాగా రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సుమారు 7 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



సీఎస్‌పురం:జలపాతంవద్ద భక్తుల సందడి



అష్టాలయాల వద్ద క్యూలైన్‌లో ఉన్న భక్తుల

మోటార్లు చోరీ కాకుండా కాపాడాలి

జరుగుమల్లి (సింగరాయకొండ): వ్యవసాయ మోటార్లు చోరీకి గురికాకుండా కాపాడాలని జరుగుమల్లి మండలం కె.బిట్రగుంట రైతులు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామంలో నెలలోపు రైల్వే ట్రాక్ అవతల పొలాల్లో మూడు మోటార్లు చోరీకి గురయ్యాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొదట కటకం శ్రీదేవి పొలంలో సుమారు 35 వేల రూపాయల విలువైన వ్యవసాయ మోటారు, వైర్లు చోరీ చేయగా స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చేందుకు ప్రయత్నించగా ఎస్సై లేరు మళ్లీ రావాలని చెప్పి పంపించారని, ఆ తర్వాత నాలుగు సార్లు తిరిగితే అదే సమాధానం చెప్పారని, దీంతో ఏం చేయాలో దిక్కుతోచక మళ్లీ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లలేదని బాధితురాలు చెప్పిందని గ్రామస్తులు తెలిపారు. ఆ తర్వాత ఈదుపల్లి నాగశ్రీను పొలంలో మోటారు, వైర్లు చోరీకి గురయ్యాయన్నారు. ఈ నెల 9వ తేదీ శనివారం పాపిశెట్టి శ్రీను పొలంలో వ్యవసాయ మోటారు, వైర్లు చోరీకి గురయ్యాయని పేర్కొన్నారు. చోరీకి గురైన మోటార్లు సింగరాయకొండ, టంగుటూరు, కందుకూరు, ఒంగోలులో పాత సామాన్ల దుకాణాల్లో అమ్ముతున్నారని, ఒక్కోసారి ఒక్కో ప్రాంతంలో అమ్ముతున్నారని తెలిసిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు నెల రోజులుగా ఎస్సై పున్నారావు సెలవులో వెళ్లడం.. ఆ తర్వాత మరొక ఎస్సైని ఇన్‌చార్జిగా నియమించడం ప్రస్తుతం ఆయన కూడా వేరే స్థానానికి బదిలీ కావటంతో హెడ్ కానిస్టేబుల్ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించారని, ఈ విధంగా ఎస్సై లేకుండా ఇన్‌చార్జిల తోనే కాలం వెళ్లదీస్తుండటంతో దొంగల పని జోరుగా ఉండగా పోలీసులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



చోరీ అయిన మోటార్ ఇక్కడ

భైరవకోనలో దద్దాల పూజలు



భైరవకోన పాల్గొన్న ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నాయకులు, భక్తులతో దద్దాల



స్వామివారి సన్నిధిలో వైఎస్సార్ సీపీ నాయకులు



భైరవకోనలో అన్నదానం ప్రారంభిస్తున్న ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

సీఎస్‌పురం (పామూరు): కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనలో శుక్రవారం వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ల నారాయణ రెడ్డి, ముత్యాల భారతీనారాయణ రెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి త్రిముఖదుర్గాదేవిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ శ్యామ్‌సుందర్‌రాజు వారిని స్వామివారి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. పార్టీ పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్ రెడ్డి, ఎం.కస్తూరిరెడ్డి, నారాయణ స్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, సర్పంచ్ ముత్యాల భారతీరెడ్డి, గడ్డం రంగారెడ్డి, వడా లక్ష్మీరెడ్డి, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్‌లు సిద్దు రమణారెడ్డి, వెంకటరెడ్డి, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, అద్దంకి రమణయ్య పాల్గొన్నారు.

7 వేల మందికి అన్నదానం

సీఎస్‌పురం (పామూరు): ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనలో కార్తీకపౌర్ణమి సందర్భంగా కాశీనాయన రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 7 వేల మందికి అన్నదానం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ప్రారంభించారు. పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం అన్నదానం చేయడం కొనియాడదగినదన్నారు. రెడ్డి సంక్షేమసంఘం నాయకులు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ ముత్యాల భారతీనారాయణరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, వడా లక్ష్మిరెడ్డి, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్‌లు సిద్దు రమణారెడ్డి, వెంకటరెడ్డి, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, అద్దంకి రమణయ్య, మధు, డి.నాగభూషణం, ఆదినారాయణ, కృష్ణారెడ్డి, స్వర్ణ ఏడుకొండలు, మహేంద్రరెడ్డి పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోండి

హనుమంతునిపాడు: ప్రతి విద్యార్థి గ్రంథాలయాల్లో పుస్తక పఠనం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు బొప్పరాజు సుబ్బారావు అన్నారు. శుక్రవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మాట్లాడారు. గ్రంథపాలకకులు అహ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన

టంగుటూరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో 57 జాతీయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రెండో రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఆయుర్వేద వైద్యులు ప్రియాంక రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

బడ్జెట్‌లో దళితులకు అన్యాయం

కనిగిరి రూరల్: దళిత వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వ బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని దళిత హక్కుల వేదిక పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దళిత వర్గాలకు రావాల్సి 48 వేల కోట్ల నిధులను కేవలం 18వేల 497 కోట్లు చూయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.

పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

టంగుటూరు: పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటలైన మినుము, శనగ సాగు చేయాలని వ్యవసాయాధికారి స్వర్ణలత అన్నారు. మండలంలోని మల్లవరప్పాడులో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రస్తుతం పొగాకు పంట గిట్టుబాటుగా ఉందని, రైతులు ప్రతి సంవత్సరం ఒకే పంట సాగు చేయడంతో భూమి సారవంతం తగ్గి తెగుళ్లు, పురుగుల ఉధృత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. విత్తనం విత్తే నాటి నుంచి పంట కోసే దశ వరకు మేలైన రకం ఎంపిక, విత్తనశుద్ధి, సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. గ్రామ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

టంగుటూరు: ప్రత్యేక ప్రణాళికతో గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలని ఎంపీడీఓ దేవసేన కుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా గాంధీ, అంబేడ్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించి గ్రామ పంచాయతీల అభివృద్ధిపై పలు అంశాలు వివరించారు.

తూతూమాత్రంగా శిక్షణ

శిక్షణ ఎంపీటీలు, సర్పంచులతో నిర్వహించాల్సి ఉండగా ఎక్కువ మంది ప్రజాప్రతినిధులకు ఆహ్వానం ఇవ్వలేదు. టంగుటూరుకు చెందిన ఎంపీటీసీ ప్రభుదాస్‌ను కేవలం దళిత ఎంపీటీసీ అని చులకనతో శిక్షణ కార్యక్రమంపై ఎంపీడీఓ దేవసేన కుమారి సమాచారం ఇవ్వలేదు. శిక్షణ తూతూమంత్రంగా ముగించి మమ అనిపించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

హనుమంతునిపాడు: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తుండటంతో పోలీసులు శుక్రవారం దాడి చేశారు. ఓ వ్యక్తి వద్ద నుంచి 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాధవరావు తెలిపారు.

అవగాహన ఉండాలి

పామూరు: బాలల హక్కులపై వారు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ బీవీ రమణారావు అన్నారు. స్థానిక కేజీబీవీలో శుక్రవారం ఎస్‌ఓ కె.సజన, స్వయంకృషి స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు షేక్ నాయబ్‌రసూల్ ఆధ్వర్యంలో బాలలదినోత్సవ వారోత్సవాలు రెండో రోజు కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.